# సిరి ఆధ్యాత్మికం

# శ్రీ దేవి శరన్నవ రాత్రుల ప్రత్యేకం






## మహాగౌరి

శ్వేతే వృ షే సమారుఢా;
శ్వేతాంబరధరా శుచిః।
మహాగౌరీ శుభం దద్యాత్;
మహాదేవ ప్రమోదదా॥

## ఓం శ్రీ మాత్రే నమః
## దేవి దశనామ స్తోత్రము

గంగా భవానీ గాయత్రీ;
కాళీ లక్ష్మీ సరస్వతీ।
రాజరాజేశ్వరీ బాలా;
శ్యామలా లలితా దశ॥

### 🌹 సరస్వతీ స్తోత్రం 🌹

శుక్లాం బ్రహ్మ విచార సార పరమాం
ఆద్యాం జగద్వ్యాపినీం;
వీణా పుస్తక దారిణీమభయదాం
జాడ్యాంధకారాపహామ్।
హస్తేస్పాటిక మాలికాం విదధతీం
పద్మాసనే సంస్థితాం;
వందేతాం పరమేశ్వరీం భగవతీం
బుద్ధి ప్రదాం శారదామ్॥

దుర్గామాత యొక్క ఎనిమిదవ స్వరూపమునకు "మహా గౌరీ' అని పేరు. ఈమె పూర్తిగా గౌరవర్ణ శోభిత. ఈమె గౌరవర్ణ శోభలు మల్లెపూవులను, శంఖమును, చంద్రుని తలపింప చేస్తుంది. ఈమె అష్టవర్ష ప్రాయము గలది. "అష్టవర్షాద్భవేత్ గౌరీ" ఈమె ధరించు వస్త్రములును ఆభరణములును ధవళకాంతు లను వెదజల్లు చుండును. ఈమె చతుర్భుజ. వృషభ వాహన. ఈమె తన కుడి చేతులలో ఒకదానియందు అభయ ముద్రను, మరియొక దానియందు త్రిశూలం ధరించి యుండును. అలాగే ఎడమ చేతులలో ఒకదాని యందు ఢమరుక మును, వేరుకదాని యందు వరముద్రను కలిగి ఉండును. ఈ ముద్రలలో ఈమె దర్శనము ప్రశాంతముగా ఉండును. పార్వతి అవతారము నందు ఈమె పరమేశ్వరుని పతిగా పొందు టకు కఠోరమైన తపస్సును ఆచరించినది. 'ప్రియేహం వరదం శంభుం నాన్యం దేవం మహేశ్వ రాత్" (నారద పాంచరాత్రము) అనునది ఈమె ప్రతిజ్ఞ. భగవం తుడైన శివుని పరిణ యమాడు టకు దృఢముగా సంకల్పించు కున్నట్లు గోస్వామి తులసీదాస మహాకవి కూడా ఇలా పేర్కొన్నా డు. "జన్మ కోటీలగి రగర హమా రీ। బరుఉ శంభు న తరహఉ కుమారీ॥" ఇటువంటి కఠోర తపస్సు కారణమున ఈమె శరీరము పూర్తిగా నలుపెక్కినది. ఈ కారణంగానే భైరవి అనే పేరు కలిగినది. ఈమె తపస్సునకు సంతోష్టుడైన శివుడు ప్రసన్నుడై ఈమె శరీరమును గంగా జలము లచే ప్రక్షాళనమొర్చాడు. ఆ కార ణమున ఈమె శ్వేత వర్ణ శోభిత యై విద్యుత్కాం తులను విరజి మ్ముతూ వెలిగిపోయెను. అప్పటి నుండి ఈమె "మహా గౌరీ" అని వాసిగాంచినది.

దుర్గా నవరాత్రి ఉత్సవములలో ఎనిమిదవ దినమున మహా గౌరీ ఉపాసన విద్యుక్తముగా నిర్వహింపవలెను. ఈమె శక్తి అమోఘము. సద్యః ఫలదాయకము. ఈమెను ఉపాసించిన భక్తుల కల్మషములన్నియును ప్రక్షాళన మొనర్చి వారి పూర్వ సంచిత పాపములను పూర్తిగా నశింపజేయును. భవిష్యత్తులో కూడా పాప తాపములు గాని, దైన్య దుఃఖములు గాని వారిని దరిచేరవు. వారు సర్వవిధముల పునీతులై అక్షయముగా పుణ్య ఫలములను పొందుదురు. మహా గౌరీ మాతను ధ్యానించుట, స్మరించుట, పూజించుట, ఆరాధించుట మున్నగు రీతులలో సేవించుట వలన భక్తులకు సర్వవి ధముల శుభములు చేకూరును. మనము ఎల్లప్పుడూ ఈమెను ధ్యానించుచుండవలెను. దేవీ కృప వలన ఎల్లరికీ అలౌకిక సిద్ధులు ప్రాప్తించును. మనస్సును ఏకాగ్రముగా చేసుకొని అనన్య నిష్టతో సాధకులు ఈ దేవి పాదారవిందములను సేవించుట వలన వారి కష్టములు ఈమె ఉపాసన ప్రభావమున అసంభవ ములైన కార్యములు సైతం సంభవములేయగును. కనుక సర్వదా సర్వదా ఈమె పాదములను శరణుజొ చ్చుటయే మన కర్తవ్యం. పురాణములలో ఈమె మహిమలు శతధా ప్రస్తావింపబడినవి. ఈమె సాధకుల మనో వ్యాపారములను అపమార్గముల నుండి సన్మార్గములకు మరలించును. మనము అనన్య భక్తి ప్రపత్తులతో ఈమెకు శరణాగతులమగుట ఎంతైనా శుభదాయకము.

దుర్గామాత యొక్క ఎనిమిదవ స్వరూపమునకు "మహా గౌరీ' అని పేరు. ఈమె పూర్తిగా గౌరవర్ణ శోభిత. ఈమె గౌరవర్ణ శోభలు మల్లె పూవులను, శంఖమును, చంద్రుని తలపింప చేస్తుంది. ఈమె అష్టవర్ష ప్రాయము గలది. "అష్టవర్షాద్భవేత్ గౌరీ" ఈమె ధరించు వస్త్రములును ఆభరణములును ధవళకాంతు లను వెదజల్లు చుండును. ఈమె చతుర్భుజ. వృషభ వాహన. ఈమె తన కుడి చేతులలో ఒకదానియందు అభయ ముద్రను, మరియొక దానియందు త్రిశూలం ధరించి యుండును. అలాగే ఎడమ చేతులలో ఒకదాని యందు ఢమరుక మును, వేరుకదాని యందు వరముద్రను కలిగి ఉండును. ఈ ముద్రలలో ఈమె దర్శనము ప్రశాంతముగా ఉండును. పార్వతి అవతారము నందు ఈమె పరమే శ్వరుని పతిగా పొందు టకు కఠోరమైన తపస్సును ఆచరించినది. 'ప్రియేహం వరదం శంభుం నాన్యం దేవం మహేశ్వ రాత్" (నారద పాంచరాత్రము) అనునది ఈమె ప్రతిజ్ఞ. భగవం తుడైన శివుని పరి ణయమాడు టకు దృఢముగా సంకల్పించు కున్నట్లు గోస్వామి తులసీదాస మహాకవి కూడా ఇలా పేర్కొన్నా డు. "జన్మ కోటీలగి రగర హమా రీ। బరుఉ శంభు న తరహఉ కుమారీ॥" ఇటువంటి కఠోర తపస్సు కారణమున ఈమె శరీరము పూర్తిగా నలుపెక్కినది. ఈ కారణంగానే భైరవి అనే పేరు కలిగినది. ఈమె తపస్సునకు సంతోష్టుడైన శివుడు ప్రసన్నుడై ఈమె శరీరమును గంగా జలము లచే ప్రక్షాళనమొర్చాడు. ఆ కార ణమున ఈమె శ్వేత వర్ణ శోభిత యై విద్యుత్కాంతులను విరజి మ్ముతూ వెలిగిపోయెను. అప్పటి నుండి ఈమె "మహా గౌరీ" అని వాసిగాంచినది.



సేకరణ మరియు విశ్లేషణ:
"సాహిత్య కళా విభూషణ్"
చౌదూరి నరసింహారావు
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు